క్లుప్తంగా

ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం

సీపీఎం మండల కార్యదర్శి నర్సింహ



సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహ

యాచారం: రాజీలేని పోరాటాలతోనే పేదల సమస్యలు పరిష్కారమవుతాయని సీపీఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మంతన్‌గౌరెల్లి గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో అనేక మంది ప్రాణ త్యాగంతోనే పేదలకు భూములు దక్కాయని, కడుపునిండా తిండి దొరికిందన్నారు. రాజీలేని పోరాటంతోనే పేదల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో నాయకులు చందునాయక్, తావునాయక్, శ్రీరాములు, పెద్దయ్య, కుమార్, పంతునాయక్, రవి, గోపాల్ దశరథ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్వో ప్లాంట్ ప్రారంభం



పాఠశాలలో ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న కోటేశ్వర్‌రావు

ఆమనగల్లు: తలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆమనగల్లు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సురక్షిత నీరు అందించేందుకు ఏర్పాటు చేసిన ఆర్వోప్లాంట్‌ను మంగళవారం క్లబ్ మాజీ గవర్నర్ కోటేశ్వర్‌రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మహేందర్‌కుమార్‌రెడ్డి, మాజీ గవర్నర్ చెన్నకిషన్‌రెడ్డి, ఆమనగల్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, కార్యదర్శి శ్రీను, కోశాధికారి శ్రీనివాస్‌రెడ్డి, పీఆర్‌ఓ పాషా, సభ్యులు లింగయ్య, రాంరెడ్డి, మోహన్‌రెడ్డి, ఓంకారం, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పంటల నమోదు తప్పనిసరి



పంటలు నమోదు చేసుకుంటున్న ఏఓ శ్రీనివాస్‌గౌడ్

ఆమనగల్లు: సాగు చేసిన రైతులు విధిగా తమ పంటలను నమోదు చేయించుకోవాలని ఆమనగల్లు మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. మండలంలోని మేడిగడ్డలో మంగళవారం పంటల నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు సాగుచేసిన పంటలను ఏఈఓల ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ గాయత్రి, రైతులు ఉన్నారు.

జర్నలిస్టులు ఐక్యంగా ఉండాలి



టీడబ్ల్యూజేఎఫ్ కరపత్రాలు ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

ఆమనగల్లు: కందుకూరు మండల కేంద్రంలో ఈనెల 26న నిర్వహించే టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా 3వ మహాసభల కరపత్రాలను రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులతో కలిసి ఆయన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు శేఖర్, శంకర్, యూనుస్, నర్సింహ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

మొయినాబాద్: వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చేవెళ్ల ట్రాఫిక్ ఎస్‌ఐ శంకరయ్య అన్నారు. మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారిపై మంగళవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనాలను వేగంగా నడపకుండా నియంత్రణ పాటించాలన్నారు. అజాగ్రత్తతోనే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వాహనాలు రోడ్లపై పార్కు చేస్తే చలాన్లు పడతాయన్నారు.

నానో యూరియాతో లాభాలు



కడ్తాల్‌లో యూరియా కోసం క్యూలైన్‌లో రైతులు (ఫైల్)

- ప్రచారం కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు
- యూరియా బస్తాలు దొరకక రైతుల ఇక్కట్లు

కడ్తాల్: పంటలు సాగు చేసి మూడు నెలలు గడుస్తున్నా నేటికి రైతులకు సరిపడా యూరియా అందక ఇబ్బందులు పడుతున్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు యూరియాకు బదులుగా నానో యూరియా వాడాలని సూచిస్తున్నా రైతులు మాత్రం ఆసక్తి చూపడం లేదు. నానో యూరియాతో పంటల ఎదుగుదల లోపిస్తుందని అపోహలో ఎలాంటి నిజం లేదని, నానో యూరియాతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు.

పంటల సాగు విస్తీర్ణం

మండలంలో సాగు చేసిన వివిధ రకాల పంటలను పరిశీలిస్తే, సుమారు 16వేల ఎకరాల్లో సాగు చేయవచ్చని అంచనా ఉంది. వరి 7,000 ఎకరాలు, పత్తి 5,000 ఎకరాలు, మొక్కజొన్న 2,600 ఎకరాలు, కందులు 100 ఎకరాలు, ఇతర చిరు ధాన్యాలు 1,000 ఎకరాల్లో సాగు చేయవచ్చని అధికారుల లెక్కలు పేర్కొంటున్నాయి.

సమర్థవంతంగా..

సంప్రదాయ యూరియాతో పోల్చినా నానో యూరియా చాలా సమర్థవంతంగా పనిచేస్తుందని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. వరి పంటలో యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియాను వాడుకోవచ్చని సూచిస్తున్నారు. దీని ధర అర లీటరు రూ.220 అని, అర లీటరు నానో యూరియా ఒక యూరియా బస్తాకు సమానమని చెబుతున్నారు. నానో యూరియా ఉపయోగిస్తే వెంటనే ఫలితం కన్పించదని, నిదానంగా యూరియాను ఉపయోగించిన ఫలితమే కనిపిస్తుందన్నారు. ఇప్పటికే కొంత మంది రైతులు వరి, మొక్కజొన్న పంటలకు నానో యూరియాను ఉపయోగించి ఫలితం పొందారని చెబుతున్నారు.

17,600 యూరియా బస్తాల పంపిణీ

మండలంలో మే చివరి నుంచి ఇప్పటి వరకు 17,600 బస్తాల యూరియా పంపిణీ చేసినట్లు వ్యవసాధికారులు పేర్కొంటున్నారు. ఆగ్రో రైతు సేవా కేంద్రాలతో పాటు, సింగిల్‌విండో సబ్ సెంటర్లలో రైతు ఒకరికి రెండు, మూడు బ్యాగుల చొప్పున పంపిణీ చేస్తూ వస్తున్నారు. యూరియా వరి పంటకైతే ఎకరాకు రెండు బ్యాగులు, మొక్కజొన్న పంటకు ఎకరాకు 4 నుంచి 5 బస్తాలు(రెండు సార్లు కలిపి) వేయడం రైతులకు అలవాటుగా మారింది. వరి పంటలు సాగు చేసి 40 నుండి 65 రోజులు కావొస్తుంది. యూరియా కొరత నేపథ్యంలో ఆయా కేంద్రాలలో రైతుకు కేవలం రెండు బస్తాల యూరియా మాత్రమే అందజేస్తున్నారు. 5 నుంచి పది ఎకరాలు సాగు చేసిన వారికి కేవలం రెండు బ్యాగులు ఇస్తే ఎక్కడ సరిపోతుందని వాపోతున్నారు. చాలా మంది రైతులు తమ భూములతో పాటు, ఇతరుల పొలాలను సైతం కౌలుకు తీసుకుని సాగు చేశారు. ఆయా పంటలకు ఇప్పటికి సకాలంలో యూరియా వేయక పోవడంతో, పంటల ఎదుగుదల తగ్గి, దిగుబడులపై ప్రభావం చూపుతుందేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో నానో యూరియాపై విస్తృతంగా ప్రచారం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఉపయోగిస్తే మేలు



రైతులు సాధారణ యూరియా పైనే ఎక్కువగా ఆధార పడుతున్నారు. దానికి బదులుగా నానో యూరియాను ఉపయోగిస్తే వేచి ఉండాల్సిన తిప్పలు తప్పుతాయి. యూరియా బస్తా రూ.266 కాగ, అదే నానో యూరియా అర లీటరు రూ.220కు దొరుకుతుంది. అరలీటరు నానో యూరియా, బస్తా యూరియాకు సమానం.

– కవిత, ఏఓ, కడ్తాల్

అలైన్‌మెంట్ మార్చే వరకు పోరు



కడ్తాల్: 9వ రోజుకు చేరిన రిలే దీక్ష

హైటెన్షన్ విద్యుత్ లైన్ బాధితులు

కడ్తాల్: హైటెన్షన్ సోలార్ విద్యుత్ లైన్ అలైన్‌మెంట్‌ను మార్చాలని బాధిత రైతులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంతో పాటు, పరిధి గ్రామాల్లోని రైతుల వ్యవసాయ పొలాల మీదుగా 765 కేవీ బీదర్–మహేశ్వరం హైటెన్షన్ విద్యుత్ లైన్ ఏర్పాటుతో తీవ్రంగా నష్టపోతున్నామని, వెంటనే అలైన్‌మెంట్‌ను మార్చాలని మండల కేంద్రంలో రైతులు చేపట్టిన రిలే దీక్షలు మంగళవారానికి 9వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో రాజేందర్‌యాదవ్, వెంకట్‌రాములుగౌడ్, గాంధీ, మహేశ్, సీహెచ్.మహేశ్, కడారి రమేశ్, కానుగుల సత్యం, కాలే వెంకటేశ్ తదితరులు కూర్చుకున్నారు. దీక్షలకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. పేద రైతులను ఇబ్బందులకు గురిచేయడం తగదని, పేదలను దృష్టిలో ఉంచుకుని అలైన్‌మెంట్ మార్చాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం

హైటెన్షన్ విద్యుత్ లైన్ మార్చాలని కోరుతూ బాధిత రైతులు మంగళవారం ఉదయం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వ్యవసాయ పొలాల మీదుగా 765 కేవీ హైటెన్షన్ సోలార్ పవర్ గ్రిడ్‌లైన్‌ను తీసుకువెళ్లడం అన్యాయమని బాధితులు వివరించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్, నాయకులు రాములుయాదవ్, రామకృష్ణ, అభిషేక్‌రెడ్డి, పెంటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

ఆమనగల్లు: రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రతి కుటుంబానికి మేలు జరుగుతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు అందించామన్నారు. సీఎంఆర్‌ఎఫ్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, గిరిజన సేవాసంఘం అధ్యక్షుడు హన్మనాయక్, మార్కెట్ డైరెక్టర్ రమేశ్‌గౌడ్, కాంగ్రెస్ కడ్తాల అధ్యక్షుడు బిచ్చానాయక్ తదితరులు పాల్గొన్నారు.

శరన్నవరాత్రుల కరపత్రాల ఆవిష్కరణ



ఆమనగల్లులో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

ఆమనగల్లు: పట్టణంలోని శ్రీ భక్తమార్కండేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు శ్రీ రాజరాజేశ్వరీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ తెలిపారు. మార్కండేయ దేవస్థానం ఆవరణలో మంగళవారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాలను పద్మశాలీసంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దుర్గయ్య, పద్మశాలీసంఘం నాయకులు శ్రీనివాస్, శివలింగం, సత్యరాములు, శ్రీనివాస్, అశోక్, యాదగిరి, ఈశ్వరయ్య, ఆంజనేయులు, గిరి, అప్పి, శ్రీదర్, పాండు, రవి, రవీందర్, మహేశ్, నిరంజన్, ఆలయ పూజారి విష్ణుయ్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

సులభతర బోధనే మేలు



ఇబ్రహీంపట్నం రూరల్: టీఎల్‌ఎం మేళాను ప్రారంభిస్తున్న ఎంఈఓ హీర్యానాయక్



ఆమనగల్లు: బోధనోపకరణాలను తిలకిస్తున్న అధికారులు

ఇబ్రహీంపట్నం రూరల్: విద్యార్థులకు సులభ పద్ధతుల్లో విద్యాబోధన నేర్పించాలని మండల విద్యాధికారి హీర్యానాయక్ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టీఎల్‌ఎం మేళా నిర్వహించారు. ఈ ప్రదర్శనలో మండలంలోని ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలు పాల్గొన్నాయి. ప్రదర్శనలో తెలుగు, ఇంగ్లిష్, మ్యాథ్స్, ఈవీఎస్ విజయాల వారీగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన పాఠశాలలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో నోడల్ అధికారి శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న టీఎల్‌ఎం మేళా

ఆమనగల్లు: పట్టణంలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి టీఎల్‌ఎం మేళా ఆకట్టుకుంది. మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమ ప్రతిభతో రూపొందించిన ఆకృతులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వచ్చిన అధికారులు, విద్యార్థులకు తమ ప్రదర్శనలను వివరించారు. కార్యక్రమంలో ఎంఈఓ పాండు, ఎంపీడీఓ కుసుమమాధురి, మున్సిపల్ కమిషనర్ శంకర్, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు పాపిశెట్టి రాము, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీధర్, సునీతారెడ్డి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల బాగుకు మాజీ సర్పంచ్ ఔదార్యం



రోడ్డుపై మట్టిని చదును చేయిస్తున్న మాజీ సర్పంచ్ గోదాదేవి సత్యం

ఆమనగల్లు: మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో చేపడుతున్న అంతర్గత రోడ్లు, చెరువు కట్ట మరమ్మతులకు మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం ఔదార్యాన్ని చాటుకున్నారు. అస్తవ్యస్తమైన రహదారులతో గ్రామస్తులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. స్థానికుల అభ్యర్థనతో రూ.మూడు లక్షలు వెచ్చించి అంతర్గత రోడ్లు, చెరువు కట్టకు మరమ్మతులు చేయించారు. శెట్టిపల్లి నుంచి ఫిరోజ్‌నగర్ రోడ్డు, శెట్టిపల్లి– పీర్లగుట్ట, శెట్టిపల్లి– ముద్విన్ ఎక్స్‌రోడ్డు తదితర చోట్ల మట్టి పోయించి చదును చేశారు. ఈ మేరకు మంగళవారం మాజీ సర్పంచ్ గోదాదేవి సత్యంను అభినందించారు.

ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనది

ఎంపీడీఓ అరుంధతి

కొత్తూరు: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనదని ఎంపీడీఓ అరుంధతి అన్నారు. పట్టణంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ఆవరణలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఎంపికైన పలువురు ఉపాధ్యాయులను అధికారులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ అంగూర్‌నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ రవీందర్, నాయకులు దేవేందర్‌యాదవ్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపటేల్‌గూడ పీఏసీఎస్ చైర్మన్‌గా శ్రీశైలం



ఇబ్రహీంపట్నం రూరల్: మంగళ్‌పల్లి పటేల్‌గూడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన చైర్మన్‌గా జమ్ము శ్రీశైలంను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆదిబట్ల మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన శ్రీశైలం పీఏసీఎస్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం సహకార సంఘాల చైర్మన్ల పదవీకాలం రెండోసారి పొడగింపులో భాగంగా ఎంపీపటేల్‌గూడ పీఏసీఎస్ చైర్మన్‌గా ఉన్న మంచిరెడ్డి మహేందర్ రెడ్డిని తొలగించారు. ఆయన స్థానంలో శ్రీశైలంను నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తనపై నమ్మకంతో పదవీ ఇచ్చిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మహిపాల్, ఈసీ శేఖర్‌గౌడ్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులకు శ్రీశైలం కృతజ్ఞతలు తెలిపారు.

జీపీఓలకు సన్మానం



గ్రామ పాలన అధికారులను సన్మానిస్తున్న నాయకులు

కడ్తాల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకే పాలన తీసుకురావాలనే ఉద్దేశంతో గ్రామ పాలన అధికారులను నియమించిందని యువజన కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ముంతాజ్‌తో పాటు, గ్రామ పాలన అధికారులుగా నియమితులైన జీపీఓలను సన్మానించారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్‌బాబా, బోసురవి, పురుషోత్తం, మల్లేశ్, భానుకిరణ్, ఆకాశ్‌గౌడ్, మహేందర్, మహేశ్, మణికిరణ్, మధు, చందు, సోమరాజు సందీప్, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల హక్కుల సాధనకు పోరాటం

షాబాద్: బీసీల హక్కుల సాధనకు నిరంతర పోరాటం చేస్తామని బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మక్తగూడలో బీసీ సేన గ్రామ కమిటీ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా పత్తి శంకర్, ఉపాధ్యక్షుడిగా కాషనోళ్ల శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గోవుల అంజయ్య, కోశాధికారిగా గోవుల నర్సింలు, ప్రచార కార్యదర్శిగా పత్తి ప్రవీణ్ కుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ధ్యేయంతో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాలన్నారు. బీసీ వర్గాలపై రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే గ్రామస్థాయి నుంచే బీసీలు ఏకతాటిపైకి రావాలని సూచించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీసీ సేన మండల అధ్యక్షుడు దయాకర్‌చారి, ఉపాధ్యక్షుడు మీరంపల్లి బాలరాజ్, షాబాద్ మండల బీసీసేన యువజన అధ్యక్షుడు అజయ్‌కుమార్, నాయకులు పాలమాకుల ఆనంద్, తిరుపతి, రాజేందర్‌గౌడ్, యాదగిరి, చంద్రశేఖర్‌చారి, మాధవచారి, మహేందర్, లింగం, ప్రసాద్, బోకుల మల్లేశ్, సత్యనారాయణ చారి, భూషణ్‌చారి, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

జేపీదర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

కొత్తూరు: మండల పరిధిలోని ఇన్ముల్‌నర్వలో ఉన్న ప్రఖ్యాతి గాంచిన జేపీదర్గాను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బాబాకు చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం గ్రామంలో మైనార్టీ నాయకులు చేపట్టిన మిలాద్ ఉన్ నబీ వేడుకల ర్యాలీలో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్యాంసుందర్‌రెడ్డి, నాయకులు రవికుమార్‌గుప్తా, ఖాజా, బాబార్‌ఖాన్, సాదిక్, ఖాలేద్, మన్సుర్, షౌకత్, ప్రభాకర్, శేఖర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలే లక్ష్యం

లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మహేంద్రకుమార్‌రెడ్డి



వైద్య శిబిరంలో పరీక్షలు చేస్తున్న డాక్టర్ల బృందం

ఆమనగల్లు: సేవా కార్యక్రమాలే లక్ష్యంగా లయన్స్ క్లబ్‌లు పనిచేస్తున్నాయని డిస్ట్రిక్ట్ గవర్నర్ డా.మహేంద్రకుమార్‌రెడ్డి అన్నారు. తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలో ఆమనగల్లు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కొత్త శంకరయ్య జ్ఞాపకార్థం నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేంద్రకుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. సేవా కార్యక్రమాల నిర్వహణలో లయన్స్‌క్లబ్‌లు ఆదర్శంగా నిలిచాయని చెప్పారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ చెన్నకిషన్‌రెడ్డి, క్యాబినెట్ కార్యదర్శి సత్యనారాయణ, జోన్ చైర్మన్ లింగయ్య, ఆమనగల్లు క్లబ్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, కార్యదర్శి శ్రీను, కోశాధికారి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా చైర్మన్లు రమేశ్, రాంరెడ్డి, అంజయ్య, మోహన్‌రెడ్డి, పీఆర్‌ఓ పాషా, మాజీ సర్పంచులు శ్యాంసుందర్‌రెడ్డి, శ్రీనివాసాచారి, సభ్యులు అంజిరెడ్డి, పాండురెడ్డి, మధుసూదన్‌రెడ్డి, విజయలక్ష్మి, సాయి, రాధ, కృష్ణ, గీత, ఓంకారం, శ్యాం, గోపాల్, వెంకటయ్య, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

370 మందికి పరీక్షలు

వైద్య శిబిరంలో 370 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్లు దామోదర్‌రెడ్డి, కృష్ణ, వెంకట్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ సంపత్‌ల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి రూ.75 వేలు విలువైన మందులు అందించారు. అలాగే కంటి వైద్య సహాయకులు కె.వెంకటస్వామి ఆధ్వర్యంలో 150 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.